ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 07 అక్టోబరు , 2025 | పేజీలు : 04




ప్రజల కోసం పోరాడే సిపిఐ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించండి

# కల చెదిరింది...

నాలుగు దశాబ్దాలు రాజకీయాలలో చక్రం తిప్పి మకుటం లేని మహానేతగా, రాజకీయ అపర చాణిక్యు డిగా పేరొందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తాను అనుకున్న ఏ కోరిక తీరక ముందే అనంత లోకాలకు చేరుకున్నారు. దీనితో తాను కన్న కలలు చెదిరి పోగా... కాలం కూడా చెయ్యి జారిపోయింది.

## కాలం చేజారింది... ఏ కోరిక తీరక ముందే అనంత లోకాలకు దామన్న...

**ప్రజాపక్షం/సూర్యాపేట :** నాలుగు దశాబ్దాలు రాజకీయాలలో కొనసాగిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఐదు పర్యాయాలు శాసనసభ్యునిగా, రెండు సార్లు మంత్రిగా పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయంతోపాటు తాను ప్రాతినిధ్యం వహించిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు. తాను రైతు బిడ్డగా రైతులు పడుతున్న కష్టాలను కడతేర్చేందుకు కరువు ప్రాంతాలలో ఉన్న తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల పరిధిలోని ప్రజలకు తాగు, సాగు నీరందించేందుకు ఎన్నో పోరాటాలు చేశారు. గోదావరి జలాలను రప్పించేందుకు రక్తతర్పణం కూడా చేసిన మహానేత. ఆయన పోరాట ఫలితమే నేడు ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అందుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. విద్యుత్ కోతలను నివారించేందుకు సూర్యాపేట శాసనసభ్యునిగా పనిచేసిన హయాంలో చివ్వెంల మండలం వట్టిఖమ్మంపహాడ్ వద్ద 400 కెవి సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదే. ఇక రాజకీయాల విషయానికి వస్తే తనకు అండగా నిలబడ్డ నాయకులను, కార్యకర్తలను కులమతాలకు అతీతంగా అనేక పదవులను ఇచ్చి తన స్థాయికి ఎదిగేలా చేసిన నిస్వార్థపరుడు. తాను అధికారం కోల్పోయిన తరువాత కొంతమంది తమ స్వప్రయోజనాల కోసం స్వార్థంగా ఆలోచిస్తూ పార్టీలు మారి వెన్నుపోటు పొడిచారు. అయినా ఏనాడు ఆయన బాధపడలేదు... వారిని తప్పుపట్టకుండా ఎక్కడున్నా వారు మనవారే కదా అని బహిరంగంగానే వారి క్షేమాన్ని కోరుకున్న మంచి మనిషి.



మలిదశ తెలంగాణ ప్రత్యేక ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలో ఉండి కూడా ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్ర సాధన కోసం శాసనసభలో తన గళాన్ని, కేంద్రంలోని పార్టీ పెద్దల ముందు తన వాదాన్ని గట్టిగా వినిపించి అందరూ ఆలోచనలో పడేలా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 ఎన్నికల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా ప్రజలు ఆదరించి అధికారం కట్టబెడితే స్వరాష్ట్రంలో మంత్రిగా పని చేయాలని, తనకు ఇష్టమైన హోంమంత్రి పదవి చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఎంతగానో కల కన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రాకపోవడం తాను కూడా ఓటమి పాలయ్యారు. అనంతరం 2018, 2023 ఎన్నికల్లో కూడా శాసనసభ ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చెందారు.

దామోదర్ రెడ్డి తన వారసుడు సర్వోత్తమ్ రెడ్డిని రాజకీయాలలోకి తీసుక వచ్చేందుకు మొదట ఇష్టపడ లేదు. దీంతో ఆయన విదేశాల్లో ఉద్యోగం చేసుకుంటూ ఉన్నారు. అక్కడ నుండి స్వస్థలానికి తిరిగి వచ్చిన వ్యాపారాలకు... తాను ఎన్నికల బరిలో నిలిచినప్పుడు ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యారు. 2023 ఎన్నికల తరువాత తన కుమారుడిని ప్రత్యేక రాజకీయాల్లోకి పూర్తి స్థాయిలో దింపారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో తనతో పాటు కుమారుడిని కూడా ప్రచారం చేయించి ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశారు. సూర్యాపేట నియోజక వర్గ పార్టీ ఇంచార్జిగా తన తండ్రి బాధ్యతలు నిర్వర్తిస్తుండగా తాను కూడా తండ్రికి చేదోడు వాదోడుగా స్థానికంగా ఉంటూ నాయకుల, కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయులు జయవీర్‌రెడ్డి శాసనసభ్యునిగా, రఘువీర్‌రెడ్డి ఎంపిగా గెలుపొందిన తరువాత దామన్న సన్నిహితులు అనేక మంది వారసుడైన సర్వోత్తమ్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తుపై ఆలోచన చేయాలని చెప్పడంతో ఆలోచనలో పడ్డారు. తన కుమారుడిని రానున్న జిల్లా పరిషత్ ఎన్నికల్లో జడ్‌పిటిసిగా పోటీ చేయించి జడ్‌పి చైర్మన్‌గా చేయాలని కల కన్నాడు. కానీ రిజర్వేషన్ అనుకూలించలేదు. తాను శాసనసభ్యునిగా గెలిచి స్వరాష్ట్రంలో మంత్రిగా ప్రజలకు సేవలు చేయాలనుకున్న కలతోపాటు తన కుమారుడికి రాజకీయంగా ఎదిగేలా చేయాలన్న కల కూడా చెదిరిపోయింది. ఇదిలా ఉంటే గత ఆరు నెలలుగా వరుసగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో కాలం చెయ్యి జారిపోయింది. చివరికి ఆయనే అనంత లోకాలకు చేరుకున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పక్కదారి...

# 8 మంది నిందితుల అరెస్టు






## పురుగుల మందు తాగి ఆశావర్కర్ మృతి



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటకు చెందిన ఆశావర్కర్ పెద్దబోయిన రేణుక సోమవారం పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం అంగడిపేటకు చెందిన పెద్దబోయిన రేణుక శ్రీనుకు ఒక కుమారుడు ,ఒక కుమార్తె ఉండగా గత రెండు సంవత్సరాల క్రితం కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుమార్తె కూడా గత ఆరు మాసాల క్రితం అదే గ్రామానికి చెందిన మంగళి కులానికి చెందిన వ్యక్తిని పెండ్లి చేసుకుంది. ఇద్దరు మేజర్ కావడంతో ఏమి చేయలేక పోయారు . కొడుకు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో బాధతో కుమిలిపోతున్న సమయంలో కూతురు కులాంతర వివాహం చేసుకోవడంతో అప్పటి నుండి మనస్థాపం చెంది తీవ్ర మనోవేదనతో బాధపడుతు సోమవారం పెద్దబోయిన రేణుక తన బిడ్డను ప్రేమ వివాహం చేసుకున్న వారి ఇంటి ముందు పురుగుల మందు తాగి చనిపోయింది. రేణుక ఆశావర్కర్ గా గ్రామం లో అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలుకరించేదని గ్రామ ప్రజలు చెప్పుతున్నారు. రేణుకతో పాటు భర్త శ్రీను ఇద్దరు కలిసి సోమవారం ఉదయం చండూరు పోలీస్ స్టేషన్‌కు పోయినట్లు సమాచారం. రేణుక చనిపోయే ముందు సుసైడ్ నోట్ వ్రాసి చనిపోయినట్లు తెలుస్తుంది. మృతిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## రామన్నగూడెం విద్యార్థికి ఎంబిబిఎస్ సీట్

**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పొన్నం శివశంకర్ ఎన్ఇఇటి 2025 ఫలితాలలో 401 మార్కులు సాధించి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు రావడం జరిగింది. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ కష్టపడి చదివించారని వారి స్ఫూర్తితోనే నేను మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించినట్లు శివశంకర్ తెలిపారు. సీటు సాధించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎన్నికల నిర్వహణ శిక్షణ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల పరిషత్ అడ్డగూడూరు కార్యాలయంలో ఎంపిటిసి/జెడ్పిటిసి రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరా రెడ్డి సందర్శించి, శిక్షితులను ఉద్దేశించి ప్రసంగించి, తగు జాగ్రత్తలు సూచించి, ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎంపీడీవో శంకరయ్య, జెడ్పిటిసి రిటర్నింగ్ అధికారి నరసింహ, తహశీల్దార్ శేషగిరి రావు, ఎంపిఒ ప్రేమలత, కార్యాలయ పర్యవేక్షకులు దేవేందర్ రావు, పాల్గొన్నారు.

## దసరా క్రికెట్ లీగ్ ఛాంపియన్‌గా క్లియో జట్టు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలోని క్లియో స్పోర్ట్స్‌లో గత వారం రోజులుగా జరుగుతున్న దసరా క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో క్లియో జట్టు విజేతగా నిలిచింది. చేతన్ క్రికెట్ అకాడమి సూర్యాపేట, క్లియో క్రికెట్ అకాడమి మిర్యాలగూడ జట్ల మధ్య ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోరులో క్లియో జట్టు 16 పరుగులతో విజయం సాధించిందని టోర్నమెంట్ నిర్వాహకులు,కోచ్ కావలి వెంకన్న సోమవారం తెలిపారు. టోర్నమెంట్‌లో ఆల్ రౌండర్ ప్రతిభను కనబరిచిన ధీరజ్ రామస్వామి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపిక కాగా బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా మంజునాద్, బెస్ట్ బౌలర్‌గా ఈశ్వర్, బెస్ట్ ఫీల్డర్‌గా సాధిక్‌పాషా, ఫైనల్స్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా దోలా కృష్ణ ఎంపికయ్యారు. కార్యక్రమంలో కోచ్‌లు రామకృష్ణ, రాజు, అనుదీప్, మస్తాన్‌తోపాటు సాయికృష్ణ, జవహర్‌లాల్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.




## స్మశాన వాటికలో వసతులు కల్పించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** 22వ వార్డు మందల వాద సంఘానికి సంబంధించిన జముననగర్‌లో స్మశాన వాటికకు వసతులు కల్పించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డికి సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేసి అనంతరం మాట్లాడారు. గత ప్రభుత్వం మందుల సంఘానికి జమున నగర్‌లో స్మశానవాటిక భూమిని మంజూరు చేసినప్పటికీ వసతులు మాత్రం కల్పించకపోవడంతో ఆ యొక్క భూమిలో చెట్లు పెరిగి క్రిమికీటకాలు, పాములతో నిండి ఉన్నందున అక్కడికి వెళ్లాలంటే భయపడుతున్నారన్నారు. తక్షణమే చుట్టూ ప్రహరి గోడ నిర్మించి, గేట్ ఏర్పాటుతోపాటు



నీటి వసతి కోసం బోరు, కరెంట్ మీటర్ బిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి పెండ్ర కృష్ణ, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి పాషా, మహిళా సంఘం నాయకురాలు దేశగాని హేమలత, పెండ్ర చిన్న, గూడెలి శివ, పెండ్ర ప్రమోద్ పాల్గొన్నారు.

## అరెస్టులు చేయడం అప్రజాస్వామికం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామంటూ ప్రభుత్వం ఓవైపు చెపుతూనే మరోవైపు ఇండ్లలో పండుకున్న రైతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం సరికాదని బాధిత రైతులు,సిపిఐ(ఎం) నాయకులు విమర్శించారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ధర్నా, వినతిపత్రం అందజేసే కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక పోలీసులు సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు ఇండ్లలో నిద్రిస్తున్న బాధిత రైతులను, సిపిఐ(ఎం) నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు, సిపిఐ(ఎం) నాయకులు విలేకరులతో మాట్లాడారు.ఇటీవల రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీ కలిస్తే న్యాయం చేస్తామని ఆందోళన చేయొద్దని చెప్పారని గుర్తు చేశారు. ఇండ్లలో నిద్రిస్తున్న తమని పోలీస్ అరెస్టు చేయడం అప్రజాస్వామికమనిఅన్నారు. ప్రభుత్వ నిర్బంధ చర్యలు..అక్రమ అరెస్టులు మానుకోవాలని నినాదాలు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సిపిఐ(ఎం)నాయకులు దోనూరు నర్సిరెడ్డి, జి.శ్రీనివాస చారి, దోడ యాదిరెడ్డి, కడతాల బిక్షం, బద్దుల వెంకటయ్య, గాజుల అంజయ్య, సుదర్శన చారి, బాధిత రైతులు పల్లె పుష్పా రెడ్డి, పల్లె పుల్లారెడ్డి, గుండె మల్లేష్, వర్ధం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేసిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల పెంపు బిఆర్ఎస్ పాలనలోనే సాధ్యమైందనీ ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధించడానికి ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేర్చాలని సూచించారు. మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ



బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై నిలబడి ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య, మాజీ జెడ్పిటిసి పూర్ణచందర్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు, కాలే మల్లేష్, మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో నిలిచిపోయిన ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రైలు నిలిచి పోయింది. హౌరా నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తున్న ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రైలు సాంకేతిక కారణాలతో ఉదయం 2గంటలపాటు ఆగిపోయింది. ఉదయం 7.30గంటల నుంచి 9.30గంటల వరకు ఆగింది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా రైల్వే అధికారులు మరో రైలు ఇంజన్‌ను తెప్పించి అనుసంధానం చేశారు. 9.30గంటల తరువాత ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్‌కు బయలుదేరింది.






## ప్రిసైడింగ్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనే ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి శోభారాణి, సహాయ ఎన్నికల అధికారి, వలిగొండ ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి, జడ్పిటిసి రిటర్నింగ్ అధికారి ఎం.మాధవి, ట్రైనర్ ఏ.శ్రీనివాస్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులు చేయకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు.



## పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మండల పరిధిలోని బందరామారం గ్రామంలో జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా కళాబృందం మండలంలోని అన్ని గ్రామాలలో ఆవాస ప్రాంతాలను పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపైన కళాప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై చైతన్యపరిచే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి, గద్దం ఉదయ్, దప్పు శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కుందమల్ల నాగలక్ష్మి , ములకలపల్లి మల్లమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడం తగదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై కొంతమంది అగ్రవర్ణాల నాయకులు కోర్టుల ద్వారా అడ్డుకోవాలని చూడడం తగదని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభాలో అత్యధికంగా 62శాతం ఉన్న బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అంగీకరిస్తే కొందరు కోర్టుల ద్వారా బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేయడం తగదన్నారు. జనాభాలో 6శాతం అగ్రవర్ణాలకు ఎలాంటి సర్వే లేకుండానే 10శాతం రిజర్వేషన్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తున్న కొంతమంది అగ్రవర్ణ నాయకులకు బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని ఆయన హెచ్చరించారు. గంగాధర్, మహేష్, రాజేందర్, సాయి, ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మతోన్మాత బిజెపిని ఓడించడమే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మతోన్మాద బిజెపిని ఓడించేందుకు లౌకిక పార్టీలతో అవగాహన చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. వారు కలిసి రాకపోతే వామపక్ష పార్టీలతో కలిసి ఎన్నికల్లో ముందుకు సాగుతామన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ బలమైన ప్రాంతాలలో సొంతంగానే పోటీ చేస్తామన్నారు. జిల్లాలో 9 జడ్‌పిటిసి, 56 సర్పంచ్, 59 ఎంపిటిసి స్థానాల్లో బరిలో దిగుతామన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అధికారులకు ట్రైనింగ్

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి తగు సలహాలు, సూచనలు అందించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎంపీడీవో రాములు, తహసీల్దార్ లాల్ బహదూర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాధితుల పరామర్శ

ప్రజాపక్షం/తిరుమలగిరి : తిరుమలగిరి పట్టణంలోని మాలిపురం గ్రామానికి చెందిన వేముల దేవయ్య ఇద్దరు కుమారులు కానిస్టేబుల్ వేముల నాగరాజు, ఆర్‌టిసి బస్ డ్రైవర్ వేముల కార్తీక్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమవారం బాలాజీ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ నాయకులు కారుపోతుల నరేష్ మాతృమూర్తి జయమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సహజ కాన్పుపై అవగాహన కార్యక్రమం



ప్రజాపక్షం/అర్వపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు వైద్యాధికారి డాక్టర్ నగేష్ సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళ వ్యాయామం చేయాలని, ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలి, జాగ్రత్తల గురించి, సహజ కాన్పు ద్వారా కలిగే ప్రయోజనం గురించి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే వారికి అందే లబ్ది గురించి తెలియజేశారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు, ఉచిత మందులు అందజేయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, సూపర్వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్లు సునీత, మాధవి, చొక్కయ్య, అనూష, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న వర్ధంతి

ప్రజాపక్షం/కోదాడ : స్వాతంత్య్ర పోరాట యోధుడు వడ్డెర ఓబన్న వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కోదాడ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద గల ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి అన్ని పార్టీల నాయకులు, వడ్డెర సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు వంటిపులి వెంకటేష్ మాట్లాడుతూ బలహీన వర్గాల్లో పుట్టినప్పటికి దేశ స్వాతంత్య్రం కోసం బ్రిటీష్ వారిపై అలుపెరగకుండా పోరాడిన స్వాతంత్య్ర సమరయోధుడు ఓబన్న ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల ఉపేందర్, చింతల నాగేశ్వరరావు, చింతల లింగయ్య, వంటిపులి శ్రీనివాస్, ఓర్సు దుర్గారావు, ఉప్పతల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులు



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేయవద్దని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రణాళిక లేకుండా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మా వార్డు ప్రజలు ఆ ఇబ్బందులు పడలేరన్నారు. ఇటీవల కాలంలో నిర్వహించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ప్రజలు ప్రమాదాల బారిన పడ్డారని ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ కోసం పెద్ద పెద్ద గుంటల తీసి చిన్న పైపులు వేసి నామమాత్రంగా పూడ్చి వెళ్తున్నారని దీంతో ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. నేటి వరకు ఏ వార్డులో విజయవంతంగా పూర్తి చేసారో కాంట్రాక్టర్, అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఆ వార్డును స్ఫూర్తిగా చూపించి మిగతా వార్డుల్లో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తీసిన గుంటలను ఎక్కడికి అక్కడే వదిలేసి పనులు చేపడితే ప్రజల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో ప్రైవేట్ కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేస్తూ ప్రజల ప్రాణాలకే ముప్పు తెస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో కుక్కడపు బిక్షం, వెంకటేష్, సందీప్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అఖండ విజయం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మండల ఆపార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల విస్తృత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఈర్ష్య ద్వేషాలకు పోకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకుల నుంచి మొదలుకొని కిందిస్థాయి కార్యకర్తల వరకు ఎలాంటి బేషజాలు లేకుండా నిక్కాన నాయకులుగా గెలుపుకోసం కృషి చేయాలని అప్పుడే పోటీ చేసిన ప్రతి స్థానంలో భారీ విజయం సాధిస్తామని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నాయకుల మధ్య చిచ్చుపెట్టి విభజన రాజకీయాలు చేయవద్దని ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు సీత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, మాజీ ఎంపీటీసీ బత్తుల శ్రీశైలం, మాధవి గౌడ్ పాల్గొన్నారు.



## ఉక్కపోత....కుండపోత

ప్రజాపక్షం/నందికొండ: సాగర్ లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది ఉదయం నుంచి రాత్రి వరకు వాతావరణం పొడిగా ఉండి ఉక్క పోతతో అల్లాడిన ప్రజలు రాత్రి 9 గంటల తర్వాత కారు మబ్బులు కమ్ముకుని ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దాదాపు 3 గంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షం ఆ తర్వాత ఒక మోస్తారుగా ఉదయం తెల్లవారుజాము వరకు కొనసాగింది ఆ తర్వాత సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మళ్ళీ ఉక్కపోతతో అల్లాడిన స్థానికులు సాయంత్రం మళ్ళీ ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది.దీనితో సోమవారం ఉదయం నమోదైన వర్షపాతం 3.3 సెంటీమీటర్లగా నమోదయింది.

## భరత్ అనే యువకుడు కనబడుటలేదు



ప్రజాపక్షం/మాడుగులపల్లి: మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన ఆరాల భరత్ అనే యువకుడు కనబడుట లేదని తండ్రి బిక్షమయ్య మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు.గత నెల 29న యాదగిరి గుట్టకు పోయి వస్తానని ఇంట్లో చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయాడని, ఇప్పటివరకు తిరిగి రాలేదని భరత్ అదృశ్యమైన కేసును నమోదు చేశామని తెలియజేశారు.అట్టి వ్యక్తి ఆచూకీ తెలిసినవారు 87126701 92 ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టు కొరకు దరఖాస్తులు ఆహ్వానం పలుకుతున్నట్లుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శ్రీనివాసరాజు తెలిపారు.స్టాటిస్టిక్స్ అతిథి అధ్యాపక పోస్టు(01) ఈ నెల 7 నుండి 8 వరకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో స్వయంగా సమర్పించాలని కోరారు. సంబంధిత పీజీ లో 50 మార్కులు పొందిన ఎస్‌సి,ఎస్‌టి మార్కులు పొందిన ఇతరులు అర్హులు. పిహెచ్‌డి,సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు.

## స్వర్ణకాంతులీనుతున్న నీలాకాశం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: సాయం సంధ్య వేళ నీలాకాశంలో స్వర్ణకాంతులీనుతూ అందరిని కనువిందు చేసే దృశ్యం సోమవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆవిష్కృతమైంది. ఒక వైపు వర్షం వచ్చే సంకేతంతో కారు మేఘాలు కమ్ముతూ ఉంటే వాటిని చీల్చుకుంటూ సంధ్యారాగం పొడుతున్న సూర్యకిరణాలు పసిడివర్ణంలో ఆకాశంలోకి లేజర్ కిరణాల మాదిరిగా అందమైన వినీల గగనంలో సుందర దృశ్యం కంటపడి కెమెరాకు చిక్కింది. ఒక్కసారిగా మారిన వాతావరణ మార్పుతో ఈ సుందర కమనీయ బంగారు వర్ణాల చిత్రం అందరి మనసులను ఆకట్టుకోవడమే కాక కనువిందు చేసింది. ఇళ్ల పైన పసిడి, నీలివర్ణాల మేళవింపుతో జలతారులు పరిచాయ అన్నట్లుగా రంగురంగుల వర్ణాలు ప్రసరించాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కుంభం



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించాలి

ప్రజాపక్షం/మోటకొండూర్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని మోటకొండూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలనే ఆశావాహులు తమ పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి, మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, పన్నాల అంజిరెడ్డి, పైళ్ళ సత్యనారాయణ రెడ్డి, ఎండి బురాన్, దూదిపాల రవీందర్ రెడ్డి, బైరోజు వెంకటాచారి పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ మృతి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని 14వ వార్డు రాంనగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ గుండెపోటుతో సోమవారం మృతిచెందారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, మాజీ కౌన్సిలర్లు సంతాపం తెలిపారు. మంగళవారం ఉదయం మిర్యాలగూడలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి



**ప్రజాపక్షం/ములుగు:** వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లంపల్లి, జాకారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లను జిల్లా వైద్యా రోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందిని ఉద్దేశించి మాట్లా డుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించి మెరు గైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకొని, సెంటర్‌లోని అన్ని రికా ర్డులను రిజిస్టర్లను పరిశీలించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన మాతా సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు 100 శాతం చేయాలని, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు సరైన సమయంలో చేయాలని జాతీయ టిబి నియంత్రణ కార్యక్రమంలో ప్రతి ఆశ పది తెమడ పరీ క్షలను ప్రతి నెలలో చేయించాలని వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేసి వారికి మందులను పంపిణీ చేసి ట్రీట్‌మెంట్ మొదలు పెట్టా లని, జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్య క్రమంలో మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ పరీక్షలను నాలుగవ విడతలో స్క్రీనింగ్ చేయాలని, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100 శఉూతం చేయాలని లేనియెడల సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ రాజన్న, ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవలక్ష్మి షాపింగ్ మాల్ లక్కీ డ్రా విజేతలకు బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** దసరా పండగను పురస్కరించుకొని వరంగల్ జెపిఎన్ రోడ్డులో ఉన్న వైభవలక్ష్మి షాపింగ్ మాల్ నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో విజేతలను ఎంపిక చేసి వారికి బహుమతులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఎంపి కడియం కావ్య హాజరై విజేతలకు బహు మతులు అందజేశారు. మొదటి బహుమతి విజేత కాశిబుగ్గకు చెందిన జి రోషిణి, కూపన్ నెంబర్ బి373, గల వారికి ఒక కిలో వెండి బహుమతి గెలుచుకున్నారు. రెండవ బహుమతి విజేత రెడ్డిపాలెంకు చెందిన జి ప్రియాంక కూపన్ నెంబర్ 250 టివిఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ దసరా పండగ శుభ సందర్భంలో ప్రజలకు ఆనందాన్ని పంచేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిం చడం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కష్టమర్ల విశ్వాసం మాల్ విజయానికి మూలకారణమని అభినందనలు తెలిపారు. విజేతలకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ కార్యక్ర మ ంలో వైభవలక్ష్మి షాపింగ్ మాల్ డైరెక్టర్లు ప్రదీప్, హరీష్, రిషిత, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల పరిరక్షణ మనందరి బాధ్యత

ఎఫ్ఆర్ఓ రవికిరణ్

**ప్రజాపక్షం/ఖానాపూర్:** వన్యప్రాణి వారోత్సవాల్లో భా గంగా అటవీశాఖ నర్సంపేట రేంజ్, లీడ్ ఫౌండేషన్ సం యుక్తంగా పాకాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలే ఖనం పోటీల బహుమతి ప్రదానోత్సవానికి నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థా పకులు కాసుల రవికుమార్‌లు ముఖ్య అతిథులుగా హా జరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రవికిరణ్ మాట్లాడుతూ వన్యప్రాణుల మనుగడ పర్యావరణ సమ తుల్యత మీదనే ఆధారపడి ఉందని, జీవ వైవిధ్యాన్ని కా పాడడానికి ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని, జీవ వైవిధ్యానికి అలవాలమైనటువంటి అడవులను, వన్యప్రా ణులను సంరక్షించుకోవాలని కోరారు. ముఖ్యంగా వి ద్యార్థులు యువత పర్యావరణానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని అన్నారు. లీ డ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవికుమార్, శోభారాణి మాట్లాడుతూ కొందరు వ్యక్తుల స్వార్థం వలన అన్ని జీవ రాశులకు ప్రమాదం ఏర్పడిందని, ప్రజల్లో పర్యావరణ స్పృహను కల్పించడం కోసం మరింతగా కృషి చేయాల్సి ఉ ందని అన్నారు. మాన కార్యకలాపాలు ఏ జీవికి అపకా రం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు. పర్యావరణ నైతికత కలిగి ఉండాలని, ముందు తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని కోరారు. ఈ పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్థాయిలో స్పందన లభించిందని ఎఫ్ఆర్ఓ రవికిరణ్, రవికుమార్‌లు తెలి పారు. చిత్రలేఖనం పోటీలో యువన్, ఈశ్వర్ నాయక్, సాయి వైష్ణవి, నిత్య నూతన, శ్రీనిత, తేజస్విని, వ్యాసరచన పోటీలో హాబీబున్నీసా, స్నితిక, అంజలి, శృతి, మేఘన, శివ సాయి, తదితరులు విజేతలుగా నిలిచారు. వీరిని ప లువురు అభినందించారు.సెక్షన్ ఆఫీసర్ ధర్మ, అటవీ శాఖ సిబ్బంది ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ఎల్లమ్మ బోనాలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో గౌడ కుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వరస్వామి, సురామాంబ, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ, దేవతల ఉత్సవాలు నిర్వహిస్తు న్నారు. ఈకార్యక్రమంలో భాగంగా సోమవారం కంఠ మహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మలకు బోనాలతో నర్సంపేట పట్టణంలోని గౌడ కులస్తులందరూ శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీగా డప్పుచ ప్పుళ్ల నడుమ, జెట్టి కళాకారుల విన్యాసాలు మధ్యలో బయలుదేరారు. అనంతరం శ్రీ కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మకు బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపాధ్యక్షులు గాదగోని సాంబయ్య గౌ డ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్స్ తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, బొట్టు పెద్ద మనిషి కొయ్యడి కొమురయ్య గౌడ్, సారకోల పెద్దమ నిషి గిరగాని చంద్రమౌళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెలి వెంకటనారాయణ గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్య క్షుడు సోల్తి సారయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు , కార్యదర్శి మాజీ అధ్యక్షులు,గౌడ వెల్ఫేర్ సభ్యులు పుల్లూరు శ్రీని వాస్ గౌడ్, కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, సీనియర్ రిపోర్టర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, వడ్లకొండ పవిత్రన్ గౌడ్, గొడిశాల సదానందం గౌడ్, బుర్ర వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** రైతులకు సంపూర్ణంగా రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని పట్టణ పార్టీ అధ్య క్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ డాక్టర్ లెక్కల విద్యా సాగర్ రెడ్డిలు విమర్శించారు. నర్సంపేట పట్టణం లోని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భాకీ కార్డ్స్ సోమవారం విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజులలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తా మని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగు తుందన్నారు. రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజ లకు మోసం చేసిందన్నారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదని, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదని, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు గోనె యువ రాజు, మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, గందే చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులుమచ్చిక నర్సయ్య గౌడ్, గాంధీ, రమేష్, పున్నం రమేష్, బిక్షపతి, పద్మనాభ రెడ్డి, రాంప్ర సాద్, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎంపిపి పరామర్శ



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని కొత్తూ రు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ వీరపాక స్వామి అక్క పసునూరి పీరమ్మ అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని ఖానాపురం మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు సోమ వారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా చేద్దాం

హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** విజయవాడ వాంబే కాలనీకి చెందిన చిలుక నాగమణి (బుజ్జమ్మ )పెద్దకర్మ సందర్భంగా వారి కుమారుడు కరుణ కుమార్ కి హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసమే నా జీవితం అంకితం చేసి మొక్కలు నటుతున్నాను ఒక్క రోజు కాదు రెండు రోజులు కాదు ఒక సంవత్సరం కాదు రెండు సంవత్సరాలు కాదు అక్షరాల 17 సంవత్సరాలకు పైగా మొక్కలు నటాను. ఒక మొక్క కాదు రెండు మొక్కలు కాదు ఒక లక్ష కాదు రెండు లక్షలు కాదు అక్షరాల 17 లక్షల మొక్కలు పైగా మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా చేసి రాబోయే భావితరాల కోసం నా వంతు కృషి చేస్తున్నాను. అంత రించి పోతున్నా వాతావరణ మార్పులకు అనుగుణంగా మానవులం అందరం మనస్సు మనస్సు కలిపి మన బాధ్యతగా మొక్కలు నటుదాం. ఈ కార్యక్రమంలో పోలిశెటి నరసింహారావు.సుశీల దంపతులు. తమ్ము ల్లు కూతుర్లు.అల్లుళ్ళు.చెల్లెళ్ళు మరుదులు. బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం అంటే వేడుక కాదు.. సామాజిక బాధ్యత..

ఘనంగా ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాభూక్యా మురళీ నాయక్ గారి జన్మదిన వేడుకలు సామాజిక సేవా కార్యక్రమాలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణ యువ జన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గడిపెల్లి చరణ్ ఆధ్వర్యంలో జరి గిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ నేతృత్వంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు కలిసి మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక క్యాంపు కార్యాలయంలో ఉదయం ప్రారంభమైన ఈ శిబిరంలో యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. జన్మదినం అంటే కేవలం వేడుక కాదు, సమాజానికి ఉపయోగపడే రోజుగా మార్చుకోవాలి అనే ఎమ్మెల్యే మురళీ నాయక్ సిద్ధాంతం మేరకు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం నిర్వహించారు. రక్తదానానికి ముందుకు వచ్చిన యువతకు ఫోన్ లో ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. చివరగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దేవరం ప్రకాష్ రెడ్డి, రమేష్ చందర్ రెడ్డి, అంబటి మహేందర్ రెడ్డి, మిట్ల కంటి రాంరెడ్డి, చిట్టే వెంకన్న, ఖలీల్ పాషా, రమేష్, బోడ రవి,బెల్లం కొండ శ్రీనివాస్, నర్సింగ శ్రీనివాస్, గునిగంటి కమలాకర్, గార్ల పాటి సాయి తేజ, రాంపల్లి నవీన్, గొల్లపల్లి మహేందర్, మధు తది తరులు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనలో బాదం ప్రవీణ్

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయ ంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రా మస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా బాదం ప్రవీణ్‌తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ కోశాధి కారి ఎలగందుల మోహన్ ఉపాధ్యక్షులు అక్కల రగోతం, మహి పాల్ రెడ్డిలు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులు రైస్ మిల్లర్ అసోసియే షన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.